తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి

పెద్దపల్లి | జగిత్యాల

శనివారం 21 మార్చి 2026

పేజీలు : 8




## మహిళల భద్రతపై షీ టీమ్ అవగాహన



**వేములవాడ రూరల్, (జనంసాక్షి):** వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో షీ టీమ్ బృందం జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే సూచనల మేరకు శనివారం మహిళల భద్రతపై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా గుడ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్టీజింగ్, పోక్సో చట్టం, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించవద్దని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దన్నారు.వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని, పిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్ లతో పాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రామడుగులో ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**రామడుగు(జనంసాక్షి):**
99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా రామడుగు పీహెచ్‌సీలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ క్యాంపును రామడుగు సర్పంచ్ మోహిజ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గ్రీష్మ (రామడుగు ఉపసర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్) ప్రారంభించారు. క్యాంపులో వివిధ రకాల వ్యాధులకు 148 మందికి చికిత్సలు అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు, హెల్త్ , సూపర్ వైసర్లు , ఏఎన్ఎంలు, ఆశలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్పుకు అడుగడుగున నీరాజనాలు

### భారీ గజమాలతో ఘన సన్మానం

**సుల్తానాబాద్,మార్చి 20(జనంసాక్షి) :**
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రభుత్వ విప్పుగా ఎన్నిక కావడంతో మొట్టమొదటిసారిగా హైదరాబాదు నుండి పెద్దపల్లికి బయలుదేరిన ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే విజయరమణారావుకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దుబ్బపల్లి నుండి గర్రెపల్లి కాట్నపల్లి శాస్త్రి నగర్ సుల్తానాబాద్ వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అడుగడుగున అభినందనలు తెలుపుతూ భారీ గజమాలతో సత్కరించారు. సుల్తానాబాద్ లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత పల్ల సురేష్ అపర్ణ ఆధ్వర్యంలో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. గర్రెపల్లిలో మాజీ సింగిల్విండో చైర్మన్ కల్లేపల్లి జానీ ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. దుబ్బపల్లి నుండి భారీ బైక్ ర్యాలీతో సుల్తానాబాద్ వరకు కొనసాగింది. పలు కార్యక్రమాలలో మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దన్ నాయక్ దామోదర్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలుక సతీష్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్ మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ రైతు సెల్ మండల అధ్యక్షులు పన్నాల రామన్న కౌన్సిలర్లు చింతల రాజు ఉట్ల పర ప్రదీప్ తొర్రికొండ ప్రభాకర్ సిద్ధ తిరుపతి తో పాటు ఈర్ల స్వరూప శేఖర్ గరిగే శోభారాణి శ్రీనివాస్ గాదాసు మంజుల రవీందర్ గాజుల రాజమల్లు బాకం సాయికిరణ్ దున్నపోతుల రాజయ్య పల్ల సురేష్,ఉట్ల వరప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు న్యాతరి శ్యాంసుందర్, తోపాటు మాజీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కల్వల శ్రీనివాస్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొని ప్రభుత్వ విప్పుగా ఎన్నికైన విజయ రమణారావుకు ఘన స్వాగతం పలికారు.



## ట్విన్స్ డే రోజు కవలలను పెళ్లాడిన కవలలు

## వీరిలో ఒక నవ వరుడు ఆత్మహత్య..

**గంభీరావుపేట మార్చి 20 (జనంసాక్షి);**
కామారెడ్డి జిల్లా మాచిరెడ్డి మండలం ఘనపూర్ గ్రామంలో ఇటీవల కవలలను పెళ్లాడిన యువకుల్లో ఒకరైన దుంపటి వినయ్ కుమార్ (31) ఆత్మహత్య
నిన్న ఉగాది పండుగ రోజు ఇంట్లో నుండి వెళ్లి తిరిగి రాని వినయ్ గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఉన్న మానేరులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తింపుహైదరాబాద్ నగరంలోని ఒక కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న వినయ్ కేసు నమోదు చేసి వినయ్ మృతికి గల కారణాల గురించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇక ఉండవు

- హైకోర్టు ఆదేశంతో నిలిచిపోయిన వారసత్వ ఉద్యోగాలు
- గుర్తింపు పొందిన యూనియన్ గొప్పదనానికి చెంపపెట్టు
- ఎన్నో ఏండ్ల నుండి కొట్లాడు సంపాదించుకున్న కార్మికుల హక్కు కథ సమాప్తం
- కార్మిక వర్గం ఈ రద్దు అంశం ఏ యూనియన్‌దో ఒకసారి ఆలోచించండి
- కార్మికులకు కనువిప్పు చేస్తున్న హెచ్ఎంఎస్ యూనియన్
- హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోశిక అశోక్



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 20 (జనంసాక్షి):**
సింగరేణి సంస్థలోవారసత్వ ఉద్యోగాలను హైకోర్టు తప్పు పట్టింది. ఈ తరహాలో ఉద్యోగాలు ఇవ్వాలన్న తెలంగాణ ప్రభుత్వ ప్రకటనలను రద్దు చేస్తున్నట్లు స్పష్టం చేసింది, కొత్త నోటిఫికేషన్ విడుదల చేసి రిక్రూట్మెంట్ జరపాలని ప్రభుత్వం సింగరేణి సంస్థకు ఆదేశించిందన్నారు. కాగా ఉద్యోగాల వారసత్వంగా వారి కుటుంబంలోని వారికి ఉద్యోగాలు ఇవ్వడాన్ని తప్పుపడుతూ కొందరు కోటను ఆశ్రయించడం తెలిసిందే దీని ఆధారంగానే ఈ వారసత్వాలు ఉద్యోగాలకు రద్దు విధించింది. కాగా సింగరేణిలో గుర్తింపు పొందిన యూనియన్ ఈ సంవత్సరం కొనసాగుతా ఉంటే ఒకనాడు కూడా దానిపై స్పందించి యాజమాన్యంతో స్పష్టంగా మాట్లాడి ఆ హక్కును కాపాడలేక పోయిందని హెచ్ఎంఎస్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గోశిక అశోక్ ఆరోపిస్తున్నారు. కొట్లాడి సాధించిన డిపెండెంట్ ఉద్యోగ హక్కును గుర్తింపు పొందిన యూనియన్ ఏఐటీయూసీ అలాగే మరో యూనియన్ ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్న ఐఎన్టీయూసీలు కలిసి ఈ రద్దు ప్రక్రియ వరకు తీసుకురావడం జరిగిందన్నారు. కార్మిక లోకం ఇప్పటికైనా వీరి యొక్క కుటిల ప్రలోభాలను గమనించాలని ఆయన సూచించారు. అలాగే మీ కుటుంబంలో మీ పిల్లలకు ఉద్యోగం ఇప్పించే బాధ్యత మాదని, ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న ఐఎన్టీయూసీ యూనియన్ గొంతెత్తి అరుస్తా ఉంటే అది తెగిన గాలిపటంలా గిల్లి కావడం జరిగిందన్నారు. అలాగే గుర్తింపు సంఘం మరో వారం రోజుల్లో సమ్మె చేస్తున్నాం, ప్రస్తుతం ధర్నాలు బయటయింపులు చేస్తూ మీకున్న హక్కులను

వార్తా లోపలి పేజీలో

## ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు

### హాజరైన ప్రముఖులు





**మెట్‌పల్లి (జనంసాక్షి):**
ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా టియుడబ్ల్యుజే. ఐజెయు ఆద్వర్యంలో రంజన్ సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పట్టణంలోని మక్కా మసీదులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులు, విలేకరులు పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ. పట్టణంలో అన్ని మతాల వారు సోదరభావంతో ఉంటారని.ప్రతి పండగను అందరూ కలిసి ఆచరిస్తారని మతాలకు అతీతంగా ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు.కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువాడి కృష్ణారావు, కౌన్సిలర్ లు ఖాజా అజీమ్, గుడికందుల అజయ్, నునుగొండ నరేష్, మాజీ కౌన్సిలర్ మహ్మద్ షాకీర్ సిద్ధికి, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి, మాజీ సర్పంచ్ కొమిరెడ్డి లింగారెడ్డి, టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు చీటీ శ్రీనివాసరావు, టీయూడబ్ల్యూజే ఐజేయు మెట్ పల్లి అధ్యక్షుడు డా: బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, ఉపాధ్యక్షులు జంగం విజయ్, అఫ్రోజ్ , జిల్లా కార్యవర్గ సభ్యులు సాజిద్ పాషా, బాసెట్టి హరీష్, గౌరవ సలహాదారులు దాసం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, పింజర్ శివ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేందర్, కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్, ముత్యాల రమేష్ , ఓంకారి శ్రీనివాస్,బొల్లం రాజు,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ సభ్యులు ఆదిల్ పాషా, రమణ, ఏసమేని గణేష్, ఎండి అభిద్, శశి కుమారు, అమ్ముల ప్రవీణ్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు ఘనస్వాగతం

**కరీంనగర్ బ్యూరో, మార్చి 20 (జనంసాక్షి) :**
ప్రభుత్వ విప్ గా నియమితులై తొలిసారిగా పెద్దపల్లి వెళుతున్న ఎమ్మెల్యే విజయరమణా రావు కు కరీంనగర్లో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి ఆకుల నర్మద నర్సన్న కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు సర్పంచులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శుక్రవారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని ఉదయ్ కుమార్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. కరీంనగర్ జిల్లా సరిహద్దు, బైపాస్ రోడ్డు, హౌసింగ్ బోర్డ్ కాలనీలోని మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్ ఇంటి వద్ద విజయ రమణారావు కు అపూర్వ స్వాగతం లభించింది. ఈ సందర్భంగా విజయ రమణారావుకు వారంతా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విజయ రమణా రావు మాట్లాడుతూ... తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి తో పాటు



కరీంనగర్ నగరంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తానని పేర్కొన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ నాయకులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రభుత్వ విప్ గా నియమితులైన పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు కరీంనగర్ నియోజకవర్గ ప్రజల తరఫున వెలిచాల రాజేందర్ రావు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మేయర్ అభ్యర్థి ఆకుల నర్మద - నర్సయ్య, స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని - ఉదయ్, కార్పొరేటర్లు గంట శ్రీనివాస్, పడాల శ్రీజ - అజయ్, గుమ్మడి రాజకుమార్, పడిశెట్టి వసంతలక్ష్మి భూమయ్య, మాజీ కార్పొరేటర్ ఆకుల ప్రకాష్, పట్టణ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు రజిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జామా మజీద్‌లో ఉచిత సీసీటీవీ కెమెరాల ఏర్పాటు

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 20 (జనంసాక్షి):** పట్టణములోని జామా మజీద్‌లో ఉచితంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు జరిగింది. భద్రతను, బలోపేతం చేయాలనే లక్ష్యంతో మిలాన్ గ్రూప్ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టిందని మజీద్ కమిటీ అధ్యక్షుడు ఆయాజ్ అహ్మద్ తెలిపారు.



సీసీటీవీ రంగంలో 15 సంవత్సరాల అనుభవం కలిగిన మిలాన్ గ్రూప్, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెల రెండు ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేసి ఉచితంగా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలనీకి ఎస్. అంకూష్ కుమారుడు అజ్జు ముందుకు వచ్చి, తాను పుట్టి పెరిగిన ఊరిలో సేవా చేయాలనే ఉద్దేశంతో మజీద్‌లో ఉచిత సీసీటీవీ కెమెరాల ఏర్పాటు విజయవంతంగా నిర్వహించారు. మిలాన్ గ్రూప్ (అజ్జు భాయ్) చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని 8వ కాలని మజీద్ కమిటీ సభ్యులు ఎండి. అక్రమోద్దీన్, ఎ. రఫీక్ బేగ్, ఎండీ.గౌస్ సాబరి, ఎండీ. అత్తర్ జీయాజోద్దీన్, ఎం. ముజాహీద్ ఆలీ, మహమ్మద్ ఇస్మాయిల్, నసీరోద్దీన్‌ఖాన్, ఖాలీల్ అహ్మద్, ఖాజా ఫేర్‌వేజ్, ఎం.డీ. దస్తాగిర్‌లు అభినందించారు. సమాజానికి ఆదర్శంగా నిలిచే ఈ సేవా కార్యక్రమం మరిన్ని ప్రాంతాల్లో కొనసాగాలని వారు ఆకాంక్షించారు.



## వేసవిని దృష్టిలో ఉంచుకుని రెస్ట్‌హాల్లో కూలర్లు ఏర్పాటు చేయాలి

### -హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

**యైటింక్లయిన్ కాలనీ మార్చి 20 (జనంసాక్షి):**
సింగరేణి ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 ప్రాజెక్టులో వేసవిని దృష్టిలో ఉంచుకుని రెస్ట్‌హాల్స్‌లో కూలర్లు, క్వారీనందు చలువ పందిళ్లు ఏర్పాటు చేయాలని వాచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ పీఓ ఉదయ్ హరిజన్‌ను కోరారు. శుక్రవారం ఓసీపీ-3, ఎస్అండ్‌డీ సెక్షన్‌లో ఆయన పర్యటించి కార్మికులను పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం పీఓ, మేనేజర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ప్రధానంగా ఎస్ అండ్ డి సెక్షన్‌లో ఎస్కార్ట్ వాహనం ఎల్జీ వాహనాలు పాతవి కావడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, వీటి స్థానంలో కొత్తవి తీసుకురావాలని రియాజ్ కార్మికుల వివరించారు, అలాగే సరైన పనిముట్లు సామాన్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కార్మికుల వివరించడం జరిగింది. కార్మికులకు ముఖ్యమైన రక్షణ పరికరాలు బూట్లు టోపీ రేడియం జాకెట్లు లేక ఇబ్బంది గురవుతున్నామని తెలుపగా వాటిని ఇప్పించామని తెలిపారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని రెస్ట్ హాల్లో కూలర్లు, క్వారీ నందు చలువ పందిర్లు ఏర్పాటు చేయవలసిందిగా యాజమాన్యాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యాక్షుడు రత్నాకర్ రెడ్డి, ఏరియా ఉపాధ్యాక్షుడు దావు రమేష్, ఆరె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సమగ్ర శిక్షణ కార్యక్రమం

**కరీంనగర్ రూరల్ మార్చి -20 (జనంసాక్షి)**
రైతు వేదికలో ఆత్మ పథకం ఆధ్వర్యంలో రైతులకు సమగ్ర శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన వరి రకాల ఎంపిక, ఆధునిక సాగు పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయం ప్రాముఖ్యత వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ, నూతన వరి రకాల లక్షణాలు, అధిక దిగుబడి సాధించే విధానాలు, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ఎంపికపై వివరించారు. అలాగే సేంద్రీయ వ్యవసాయం ద్వారా మట్టి ఆరోగ్యం మెరుగుపడటం, ఖర్చులు తగ్గడం, నాణ్యమైన ఉత్పత్తులు పొందవచ్చని తెలిపారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు డా. మధుకర్, డా. రజినీకాంత్ రైతులకు పంటల నిర్వహణ, సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల ప్రాముఖ్యత, జీవ ఎరువులు (బయో ఫర్టిలైజర్స్)



వినియోగం మరియు వ్యాధి నివారణ పద్ధతులపై సవివరంగా అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి కె. సంతోష్ కుమార్ మాట్లాడుతూ, రైతులు సేంద్రియ పద్ధతులను అవలంబించడం ద్వారా పంటల నాణ్యత పెరగడంతో పాటు మార్కెట్‌లో మంచి ధరలు పొందవచ్చని సూచించారు. అదనంగా ప్రభుత్వం అందిస్తున్న సేంద్రీయ వ్యవసాయ పథకాలను వినియోగించుకోవాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ వాలంటీర్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు. కొత్తపల్లి మండలానికి చెందిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరై శిక్షణలో పాల్గొని, నూతన సాంకేతికతలు మరియు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులపై అవగాహన పొందారు.

# సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇక ఉండవు

కాపాడుదాం అంటూ అందులో ప్రధానంగా వారసత్వ ఉద్యోగాల హక్కును ఎట్టి పరిస్థితుల్లో కూడా మేము రద్దు కానివ్వమని వెంటనే అమలు చేసి తీరుతామని, గతంలోగా మీ పిల్లలకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాదంటూ ఏఐటీయూసీగొంతె త్వరిస్తూ సేవ్ సింగరేణి జాత పేరిట కార్మిక లోకాన్ని తప్పు పట్టిస్తున్న తరుణం ఈ హైకోర్టు తీర్పుతో బయటపడిందని అంటూ ఆయన ఎద్దేవా చేశారు. వారసత్వ ఉద్యోగాలను రద్దు చేస్తున్నట్టు ఒకవైపు హైకోర్టు తప్పు పడితే మరొకవైపు గుర్తింపుని యూనియన్ మాత్రం తప్పకుండా మేము సమ్మె చేసి సాధిస్తామంటూ సింగరేణి వ్యాప్తంగా ధర్నాలు చేస్తున్న విషయం తెలిసిందే, ఇది కేవలం కార్మికులను తప్పు తప్పు పట్టించుకోవడం కోసమా లేక వీరికి తెలిసి ఉండి కూడా వారి మద్దతు పొందడం కోసం చేస్తున్న నాటకం కార్మిక లోకం గమనించాలంటూ అశోక్ పిలుపునిస్తున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం లేక దళారుల పాలవుతున్న పంట

- ✧ మండలంలో దాదాపు 2వేల ఎకరాల్లో మొక్కజొన్న పంట సాగు..
- ✧ రూ.6వందల నష్టంతో దళారులకు విక్రయిస్తున్న రైతులు..
- ✧ ప్రభుత్వం తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు గందె ప్రశాంత్ ముదిరాజ్





**చిగురుమామిడి మార్చి20(జనంసాక్షి):**
ప్రభుత్వం తరఫున మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయకపోవడంతో,చెమటోడ్చి రైతులు పండించిన మొక్కజొన్న పంట దళారుల పాలవుతుందని బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుడు గందె ప్రశాంత్ ముదిరాజ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సీజన్ లో ప్రభుత్వం తరఫున కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని,పంట చేతికి రాగానే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొందని ఆరోపించారు. చిగురుమామిడి మండలంలోని 17గ్రామాల్లో దాదాపు 2వేల ఎకరాల్లో రైతులు మొక్కజొన్న పంటను సాగు చేస్తే పంట చేతికి వచ్చి రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకుండా సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రశాంత్ ముదిరాజ్ ధ్వజమెత్తారు. పంట చేతికి వచ్చే సమయంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ధైర్యాన్ని కల్పించాల్సిన ప్రభుత్వం, అధికారులు రైతుల సమస్యలను పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. పంట చేతికి రావాలంటే ఎన్నో అష్ట కష్టాలు పడి అటు సాగునీరు లేక ఇటు యూరియా బస్తాలు లేక ఎన్నో ఇబ్బందులు పడగా వచ్చిన పంటను కొనుగోలు చేసే దిక్కు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం 24వందల రూపాయలకు క్వింటల్ మొక్కజొన్నలు కొనుగోలు చేస్తున్నామని చెప్తుండగా, క్షేత్రస్థాయిలో మాత్రం కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడంతోపాటు, వాతావరణ పరిస్థితులు అనుకూలించకపోవడం ఆర్థిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని రైతులు దళారులకు మొక్కజొన్న పంటను 1800కే దళారులకు విక్రయిస్తున్నారని, దీంతో ఒక్కో రైతు క్వింటలకు 6వందల రూపాయలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేయడంలో విఫలమైందని,రైతులకు యూరియా అందించడంలో ఫెయిల్ అయిందని,రైతులకు రైతుబంధు ఇవ్వకుండా రైతులను దారుణంగా మోసం చేస్తుందని ఫైర్ అయ్యారు. రైతులకు రైతు బీమా ఊసే లేదని, రైతులు అంతా గమనిస్తున్నారనిచెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే స్పందించి చిగురు మామిడి మండలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రజా రంజక బడ్జెట్ 2026 - 2027
## కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్



**కరీంనగర్, మార్చి 20 (జనంసాక్షి) :**
తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా పాలన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలిలో ఉత్తంకుమార్ రెడ్డి లు ప్రవేశపెట్టిన 2026 - 2027 బడ్జెట్ ప్రజారాజకంగా ఉన్నదని కరీంనగర్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసారంగం, పంచాయతీరాజ్, యువతకు ఉపాధి కల్పించే రాజీవ్ యువ వికాసం కు పెద్ద ఎత్తున కేటాయింపులు జరిపినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదములు తెలిపారు. చరిత్రలో ఎన్నడు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇంత పెద్ద ఎత్తున ఎవరూ ఇలాంటి కేటాయింపులు జరుపలేదని ఇది కాంగ్రెస్ సారాధ్యంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మాత్రము ఖ్యాతి దక్కుతుందని కొనియాడారు. దళిత బహుజనుల, మైనార్టీల అభివృద్ధికి తోడ్పాటును అందించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాతృమే అని ఆయన ప్రశంసించారు.

## సుగ్లాంపల్లి,లో ఘనంగా
# మల్లన్న బోనాల జాతర
### పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ



**సుల్తానాబాద్,మార్చి 20(జనంసాక్షి)**
మున్సిపల్ పరిధిలోని, 1వ వార్డులో మల్లన్న బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ హాజరై ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు.ఈ, సందర్భంగా వార్డు కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ చైర్మన్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ,కార్యక్రమంలో వేగోళం అబ్బయ్య గౌడ్,సాంబయ్య తదితరులతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు.



## వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం
### భూసార (మట్టి) పరీక్షలు చేయించుకోవాలి: ఏఓ కిషన్

**పెద్ద కొడప్గల్ మార్చి 20 (జనంసాక్షి):**
పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) సౌజన్యంతో రైతులకు వివిధ పంటలలో సమగ్ర ఎరువుల యాజమాన్యంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్ మాట్లాడుతూ... రైతులందరి భూములు ఒకే విధంగా ఉండవని, రైతులు పంట భూమి మట్టి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సేంద్రియ ఎరువులను వినియోగించాలని తెలిపారు. భూమికి తగినట్టుగా రసాయన ఎరువులను మోతాదుకు మించకుండా వినియోగించుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువులను అధికంగా వాడడం వల్ల పంట భూమి సహజ లక్షణాన్ని కోల్పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మండల అధికారి కిషన్, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ఆర్మూర్,మార్చి 20(జనంసాక్షి):**
ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంతకు ముందు సిద్ధుల గుట్ట శివాలయంలో ఎమ్మెల్యే పైడి రాకేష్ సతి సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు ఆర్మూర్ మండలంలోని అంకాపూర్ తన నివాసంలో కుటుంబ సభ్యుల సమక్షంలో పార్టీ శ్రేణులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ కేక్ కట్ చేశారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు.బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలలో నోట్ బుక్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.



## గిద్దె పెరుమాండ్ల ఆలయం ప్రధాన అర్చకులు
## రామక శంకర్ శర్మకు రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం

**కరీంనగర్ టౌన్ మార్చి 20 (జనంసాక్షి)**
కరీంనగర్ కోతిరాంపూర్ లోని గిద్దె పెరుమాండ్ల స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు రామక శంకర్ శర్మను రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారం వరించింది. ఆధ్యాత్మిక రంగంలో విశేష సేవలు అందిస్తున్న ఆయన కు హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన వేడుకలో ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, దేవాదాయ శాఖ ఉన్నతాధికారుల చేతుల మీదుగా ఉగాది రోజున అవార్డ్ ను అందుకున్నారు .మూడు దశాబ్దాల కు పైగా (1992) నుండి ఆలయ సేవలోనూ, వేద శాస్త్ర పండితుడిగా ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఈ గౌరవాన్ని అందించింది. రామక శంకర్ శర్మ కు ఈ పురస్కారం లభించడం పట్ల డివిజన్ కార్పొరేటర్, భక్తులు, కరీంనగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## పదవసారి పద్మశాలి సంఘం అధ్యక్షులు
## తడుక బాలకిషన్ ఏకగ్రీవంగా



**ముస్తాబాద్ మార్చి 20 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో 10వసారిగా పద్మశాలి సంఘం అధ్యక్షులు తడుక బాలకిషన్ నూతన కార్యవర్గ ఎంపిక ఏకగ్రీవంగా జరిగింది. పట్టణంలో పద్మశాలి కుల బంధువులతో కలిసి మెలిసి పనిచేస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తూ మార్కండేయ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తూ ప్రతి సమస్యను నా సమస్యగా భావిస్తూ ఎవరికి ఆపద వచ్చిన నా ఆపద భావిస్తూ సేవలు ఇస్తున్న సందర్భంగా పదవ సారిగా పద్మశాలి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గౌడ మల్లేశం, అధ్యక్షులుగా తడుక బాల కిషన్, కోశాధికారిగా గౌడ కృష్ణారి, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాం మనోహర్, ఉపాధ్యక్షులుగా ఎనగందుల దశరథం, గౌడ మల్లేశం, సలహాదారులుగా బిట్ల వజ్రానందం, తడుక లక్ష్మీనారాయణ, దండె రామ కృష్ణయ్య, కార్యదర్శులుగా బిట్ల దేవానందం, గూడూరు భారత్, బండారి శ్రీకాంత్, ఎంపికవగా, వారిని సభ్యులు సన్మానించి, అభినందించారు.

# ఎమ్మెల్యే సామెల్ ఇంటిపై బీజేపీ గుండాల దాడి సిగ్గుచేటు
### ○డిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ ○మహాజన్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన



**ఎడపల్లి, మార్చి 20 ( జనంసాక్షి ) :**
తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపై బిజెపి గుండాలు దాడి చేయడం సిగ్గుచేటని టిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన్ ఆరోపించారు. శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ లోకల్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు డల్లా సురేష్ మహాజన ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మందుల సామెల్ ఇంటిపైన బిజెపి గుండాల దాడికి నిరసనగా నల్ల కండువాలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిఎల్ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డల్లా సురేష్ మహాజన్ మాట్లాడుతూ, బిజెపి రాష్ట్ర నాయకుల యొక్క ప్రవర్తనను ఎండగడుతూ బండి సంజయ్ వెంటనే మందుల సామెల్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో మాదిగ ప్రజా ప్రతినిదులపై బిజెపి మతతత్వ ధోరణిలో దాడులు చేస్తామంటే తిరగబడి బిజెపి పార్టీని తెలంగాణ రాష్ట్రంలో భూస్థాపితం చేస్తామన్నారు. ఒకవైపు బిజెపి పార్టీకి మందకృష్ణ మాదిగ మద్దతుగా ఉన్నారని భ్రమల్లో ఉంటే మాదిగ సమాజం అన్యాయాన్ని చూస్తూ ఊరు కోదని, దేశంలో ప్రజాస్వామ్యబద్ధంగా సమస్యలను పరిష్కరించాలి అంతేతప్ప దాడులు చేస్తామంటే ప్రతిదాడికి కూడా మాదిగ సమాజం సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా బిజెపి పార్టీ నాయ కత్వాన్ని డల్లా సురేష్ మహల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుడ్డ పోశెట్టి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు దొబ్బల సాయికుమార్, టిఎల్ఎఫ్ నాయకులు వార్డు మెంబర్ సాయి చిరు, పి రమేష్ మాదిగ, బాలరాజు మాదిగ, అజయ్ మాదిగ, బొప్పురం అబ్బులు మాదిగ, బానపల్లి పోశెట్టి మాదిగ, సాయికుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ స్పెషల్ రేషన్ కిట్ల పంపిణీ
### హాజరైన మహామ్ముద్దీన్.. మహమ్మద్ అలీ మజీద్

**గంభీరావుపేట మార్చి 20(జనంసాక్షి):**
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో సిద్దిపేట ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ స్పెషల్ రేషన్ కిట్ పంపిన కార్యక్రమం షాది ఖానా లో ఫంక్షనల్ చేపట్టారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట ఫౌండేషన్ కన్వీనర్ లయిక్ మొహమ్మద్దీన్ విచ్చేసి రంజాన్ కానుకగా పేద ముస్లిం సోదరీ సోదరులకు రేషన్ కిట్లు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిద్దిపేట ఫౌండేషన్ వారు ప్రతి సంవత్సరం పేద ముస్లింలకు పది రకాల నిత్యవసర సరుకులు రేషన్ కిట్లు 16 సంవత్సరాలుగా అందిస్తున్నారు. సిద్దిపేట ఫౌండేషన్ వారికి ఆ అల్లా కృప ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ అలీ. సాదక్. అస్లాం.. ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఆశ్రమానికి రూ.50 వేల విలువైన సామగ్రి పంపిణీ

గోదావరిఖని, జనంసాక్షి :
మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు, తెలంగాణ ఉద్యమకారులు ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రామగుండం నియోజకవర్గంలో జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో స్థానిక తబిత ఆశ్రమంలో నిర్వహించారు. ఆశ్రమంలోని చిన్నారుల మధ్య కేక్ కటింగ్ చేసి, అనంతరం వారికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమానికి సుమారు రూ.50,000 విలువైన వస్తు సామాగ్రిని అందించారు. ముఖ్యంగా చిన్నారుల సౌకర్యార్థం కూలర్లు మరియు ఫ్యాన్లను అందజేశారు.

ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు ఈటెల రాజేందర్ అని తెలిపారు.

సాధారణ కుటుంబం నుంచి వచ్చి ప్రజల కోసం నిరంతరం పోరాడుతూ ప్రజానాయకుడిగా ఎదిగారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ముందు నుంచే ఉద్యమంలో చురుకుగా పాల్గొని ప్రజల హక్కుల కోసం గళమెత్తిన నాయకుడు అని కొనియాడారు.



అలాగే ఆయన తెలంగాణ రాష్ట్రంలో మాజీ ఆర్థిక మంత్రి, ఆరోగ్య, వైద్యశాఖ మంత్రిగా సేవలందించి రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. హుజురాబాద్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని, ప్రస్తుతం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడిగా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఆయన ప్రజల సమస్యలను దగ్గరగా అర్థం చేసుకుని పరిష్కరించే నాయకుడిగా గుర్తింపు పొందారని, రైతులు, కార్మికులు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ సమాజానికి సేవ చేస్తున్నారని పేర్కొన్నారు. తన నిబద్ధత, నిజాయితీ, ధైర్యసాహసాలతో ప్రజల మన్ననలు పొందిన నాయకుడని అన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, మంచి ఆరోగ్యంతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, బోడకుంట సుభాష్, తడగొండ నరసయ్య, అరిగల శ్రావణ్, జక్కన బాలు, గోగుల రమేష్, చిలువేరు కుమార్, సిలారపు కళ్యాణ్, బూడిద హర్ష, జక్కుల పద్మ, పరకాల మురళి, అంకరి భరత్, పోరండ్ల నాగరాజు, జక్కుల ప్రవీణ్, నరేష్ గంగరాజు, వంశీ, బియ్యాల మహేందర్, మీస వికాస్, పైడిపల్లి విజయ్ గౌడ్, శ్రీకాంత్, సాయి, అరవింద్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారమే థాను నాయక్ కి నిజమైన నివాళి

### తెలంగాణ గిరిజన సంఘం

**కరీంనగర్ టౌన్ మార్చి 20 (జనంసాక్షి)**
గిరిజనులు, రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడమే వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు థాను నాయక్‌కు అర్పించే నిజమైన నివాళి అని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బీమా సాహెబ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బోడ మోహన్ నాయక్‌తో కలిసి థాను నాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నైజాం రజాకర్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడుతూ 1950 మార్చి 20న థాను నాయక్ ప్రాణత్యాగం చేశారని ఆయన గుర్తుచేశారు. వారి స్ఫూర్తితో గిరిజన యువత, ప్రజలు సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శివరాజ్, నగర అధ్యక్షుడు ప్రకాష్ నాయక్, నాగరాజు, అనిల్, రాజ్‌కుమార్, రమేష్, సురేష్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మేన గ్రామంలో ఈత వనం దగ్ధం

**కథలాపూర్, మార్చి 20(జనం సాక్షి )**



కథలాపూర్ మండలంలోని బొమ్మన గ్రామంలో 4 సంవత్సరాలుగా పెంచుతున్న గౌడ కులస్తుల ఈతవనాన్ని దాదాపుగా 300 చెట్లని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు సంబంధం లేకుండా పికి వేయడం జరిగింది. మరియు రిగ్గు మోటార్ వైరల్ని దగ్ధం చేశారు దగ్ధమైన ఈత చెట్లని గౌడ కుల సభ్యులు ని ఆదుకోవాలని ఎమ్మార్వో కి కథలాపూర్ ఎస్ ఐ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. మరియు కాలిపోయిన ఈత చెట్లని మెటీపెల్లి అబ్కారీ పోలీస్ మరియు కథలాపూర్ మండల పోలీస్ శాఖ పరిశీలించడం జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని వారిపై కేసు నమోదు చేసి న్యాయం చేస్తామని అక్కడ పార్సిలించిన అబ్కారి సి ఐ.సందీప్ రెడ్డి మరియు పోలీస్ శాఖ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో బొమ్మేన గ్రామ గౌడ కుల సంఘ సభ్యులు పాలుగొనడం జరిగింది.

## పోరాటంతో విజయం సాధించిన ఏషియన్ పెయింట్స్ ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు : సిఐటియు



**కరీంనగర్ టౌన్ మార్చి 20 ( జనంసాక్షి)**
ఏషియన్ పెయింట్స్ గోదాం ట్రాన్స్‌పోర్ట్ డ్రైవర్లు గత 31 రోజులుగా నిర్వహించిన సమ్మె విజయవంతమైందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి, యూనియన్ అధ్యక్షుడు పున్నం రవి తెలిపారు. సమ్మె నేపథ్యంలో యాజమాన్యం చర్చలకు దిగివచ్చి డ్రైవర్లు పెట్టిన డిమాండ్లను అంగీకరించడంతో డ్రైవర్లు సమ్మెను విరమించినట్లు వెల్లడించారు. డ్రైవర్ల ఐక్య పోరాటం వల్లే ఈ విజయం సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు కామల్ల మహిపాల్, కార్యదర్శి కీసర మల్లేశం, కోశాధికారి వెంకటేష్, సహాయ కార్యదర్శి మూగ తిరుపతి, వెంకట్ రెడ్డి, రమేష్, మహేష్, నాయక్, శ్రీకాంత్, సాయి, అనిల్, రాజశేఖర్, మధు మోహన్, లక్ష్మణ్, కుమార్, సాగర్, సంజయ్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# నిధులు ఉన్నాయి.. హద్దులు చూపండి

### రోడ్డు పనులు నిలిచిపోవడంతో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన వార్డు సభ్యులు

**జనం సాక్షి రాయికల్ :**
మంజూరైన నిధులు ఉన్నప్పటికీ భూమి సరిహద్దుల వివాదంతో రోడ్డు పనులు నిలిచిపోవడంతో మైతాపూర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. సమస్యను వెంటనే పరిష్కరించి పనులు పూర్తిచేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. మైతాపూర్ గ్రామంలోని శ్రీ గిరిగుట్ట (గన్నేగుట్ట)పై సుమారు ముప్పై ఏళ్ల క్రితం నిర్మించిన కనకదుర్గాదేవి ఆలయానికి మెయిన్ రోడ్డునుంచి సిమెంట్ రహదారి నిర్మాణానికి రాజ్యసభ సభ్యులు దామోదరరావు తన నిధుల నుంచి రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ నిధులతో రహదారి పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలో భూమి పట్టాదారులు అడ్డుపడటంతో పనులు నిలిచిపోయినట్లు పేర్కొన్నారు. భూమి సరిహద్దుల విషయంలో స్పష్టత లేకపోవడంతో వివాదం నెలకొన్నదని, రెవెన్యూ శాఖ అధికారులు, సర్వే అధికారులు గ్రామానికి వచ్చి సరిహద్దులు నిర్ణయిస్తే సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. లేనిపక్షంలో మంజూరైన నిధులు వినియోగం కాకుండా తిరిగి వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిగుట్టపై ఉన్న కనకదుర్గమ్మ ఆలయానికి పరిసర గ్రామాల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని, రహదారి సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. భక్తుల రాకపోకలకు అనుకూలంగా వెంటనే రహదారి నిర్మాణం పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో భూమి సరిహద్దుల సమస్యను తక్షణమే పరిష్కరించి రహదారి పనులు పూర్తి చేయాలని వార్డు సభ్యులు బత్తిని శ్రీనివాస్, తొగిటి నవీన్, అనుమల్ల రమ, బూస గంగామల్లయ్య, భూపల్లి పరమేష్, స్థానిక నాయకులు సత్యనారాయణ కలిసి తహసీల్దార్‌ను కోరారు.



## జాతీయ స్థాయి సంగీత పోటీలో పారమిత హెరిటేజ్ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్, మార్చి 20 (జనంసాక్షి) :**
భారతదేశపు ప్రముఖ వర్చువల్ ఈవెంట్ సంస్థ అయిన గ్లిట్జ్, గ్లోరీ, పూణే ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన జాతీయ స్థాయి సంగీత పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో పథకాలు సాధించారని పాఠశాల డైరెక్టర్ కె.హన్మంత రావు తెలిపారు. స్టార్స్ ఆఫ్ ఇండియా అవార్డ్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీ, దేశవ్యాప్తంగా ఉన్న నిజమైన ప్రతిభను గుర్తించే ఒక అత్యంత ప్రతిష్టాత్మక వేదిక. వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన పోటీదారులతో తలపడి, పారమిత హెరిటేజ్ పాఠశాల కు చెందిన 7వ తరగతి విద్యార్థి కిట్ల చరణ్ వాయిద్య సంగీత



విభాగంలో మొదటి స్థానం సాధించగా, 9వ తరగతికి చెందిన ఎస్. శ్రీసాన్విక గాత్ర సంగీత విభాగంలో రెండవ స్థానం సాధించారు. జాతీయస్థాయిలో అవార్డులు పొందిన విద్యార్థులను, సంగీత ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్రపాత్రో, భవానీ, నిఖిత, సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ, కిరణ్ పాల్గొన్నారు.

## 24న మండల స్థాయి క్రీడా పాఠశాల ప్రవేశాలకు ఎంపిక పోటీలు

సుల్తానాబాద్,మార్చి 20(జనంసాక్షి) : సుల్తానాబాద్ మండల స్థాయి క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశాల కోసం ఎంపిక పోటీలు ఈ నెల 24వ తేదీన ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలిపారు.ఈ మేరకు శుక్రవారం మండలంలోని ఎం.ఆర్.సి కేంద్రంలో వ్యాయామ ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంపిక పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ప్రస్తుతం 3వ తరగతి చదువుతూ ఉండాలని, 2017 సెప్టెంబర్ 1 నుంచి 2018 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలని స్పష్టం చేశారు.అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొని, అవసరమైన ధ్రువపత్రాలతో ఈ నెల 24న ఉదయం 8 గంటలకు హాజరు కావాలని సూచించారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు మార్చి 28 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే పెద్దపల్లి జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు డి.సంధ్యారాణి, సి.హెచ్.శ్రీవాణి, ఆసియా, టి.ప్రణయ్, జి.వెంకటేష్, ఏ.సరోజ తదితరులు పాల్గొన్నారు.మరిన్ని వివరాల కోసం 9494721982, 991278364, 9618336976, 9959779827 ఫోన్ నంబర్లను సంప్రదించాలని అధికారులు కోరారు.



## ఉచిత వైద్య పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ

సుల్తానాబాద్,మార్చి 20(జనంసాక్షి) : ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, పెద్దపల్లి అభివృద్ధి ప్రదాత పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణరావు,ఆదేశాల మేరకు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు రాధాకృష్ణ తెలిపారు.ఈనెల,23 సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు గర్రెపల్లి పి హెచ్ సి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్లు గైనకాలజిస్ట్ శిశు వైద్యుడు ,దంత వైద్యుడు,నేత్ర వైద్యుడు,ఆర్థోపెడిషియన్ వైద్యుడు, సాధారణ వైద్యులచే,ప్రతి ఒక్కరికి 30 రకాల ఉచిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు.మున్సిపల్ ప్రజలందరూ వినియోగించుకోవాలని,మున్సిపల్ పాలకవర్గం తరపున ప్రజలందరినీ బిరుదు రాధాకృష్ణ కోరారు.



## రామగుండం సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన

## మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్,మార్చి 20(జనంసాక్షి) : మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ శుక్రవారం రామగుండం కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మర్యాదపూర్వకంగా కలిసి బొ కే అందజేసి శాలువతో సత్కరించారు.ఈ సందర్భంగా నూతనంగా మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గా ఎన్నికైన అంతటి పుష్పలతను రామగుండం కమిషనర్ అభినందించారు.



## మండల స్థాయి రీడింగ్ ఛాంపియన్షిప్ పోటీల విజేతలకు బహుమతి ప్రధానం

సుల్తానాబాద్,మార్చి 20(జనంసాక్షి) : తెలంగాణ సమగ్ర శిక్ష న లో భాగంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు పఠన పోటీలు స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. మొదట వివిధ పాఠశాలల నుండి క్లస్టర్ స్థాయిలో తెలుగు ఆంగ్ల భాషలలో పోటీలు నిర్వహించి ప్రథమ ద్వితీయ స్థాయి ఎంపిక చేయడం జరిగింది అనంతరం మండల స్థాయిలో వీరికి పఠన పోటీలు నిర్వహించారు. ఉచ్చారణ దోషాలు లేకుండా విరామ చిహ్నాలు ఉపయోగిస్తూ స్పష్టంగా హావభావాలతో చదివిన విద్యార్థులను ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి తెలుగు జూనియర్ కేటగిరిలో ప్రథమ స్థానం బి హిమాన్షు ఎంపీపీ ఎస్ నీరుకుల్లా ఆంగ్లంలో ఎం సాయి సమీరా ఎంపీపీ ఎస్ నీరుకుల్లా ప్రథమ స్థానాలలో నిలిచారు. మూడో నాలుగు ఐదవ తరగతుల రెండవ కేటగిరిలో సిరివెన్నెల ఎంపీపీ ఎస్ అల్లిపూర్,ఆంగ్లంలో ఎస్ వేద విలాసిని ఎంపీపీ ఎస్ తొగర్రాయి విద్యార్థులు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు.మీరు జిల్లా స్థాయిలో జరిగే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ పోటీలలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్ రత్నాకర్ రెడ్డి, టి దివాకర్, డి ఆర్ పి ఆర్. కిరణ్ కుమార్, మండల రిసోర్స్ పర్సన్స్ వి తిరుపతిరెడ్డి, అనిల్ కుమార్,ఎండి మన్సూర్,తుల సుధాకర్ రావు,జె వాణి లతోపాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు సిఆర్పి లు వి.సదానందం, జి.రామచంద్రం, వి.కిరణ్ లు పాల్గొన్నారు.



## రైతు ఉత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి

సుల్తానాబాద్,మార్చి 20(జనంసాక్షి) : రైతు ఉత్సవాల్లో భాగంగా ఈనెల 21న, సిద్దిపేట జిల్లా నాగునూర్ మండలం నర్మెట్ట గ్రామంలో ఆయిల్ ఫామ్ కర్మగార ప్రారంభోత్సవానికి, రైతులకు ఆహ్వానం అందించిందన్నారు.ఆధునిక వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన నిమిత్తం, వ్యవసాయ పద్ధతులు, పరికరాలు, ఉత్పత్తులపై, రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తలచే అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు,అంతేకాకుండా, 250 కంటే ఎక్కువ స్టా ళ్లతో విస్తృత ప్రదర్శన ఉంటుందని.మండల వ్యవసాయ అధికారిని పైడితల్లి ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తానాబాద్ మండల రైతుల కోసం 21న ఉదయం 6:30 కు సుద్దాల గ్రామ ఆటో స్టాండ్ దగ్గర నుండి, ప్రాథమిక పరపతి సహకార సంఘం వద్ద బస్సులు ఏర్పాటు చేసినట్లు మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఉచిత ప్రయాణంతోపాటు రైతులకు భోజన వసతి ఏర్పాటు చేసినట్లు వ్యవసాయ అధికారిని పైడితల్లి తెలిపారు.మండలములోని రైతులందరూ మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



## విజ్జన్నకు ఘన స్వాగతం పలికిన,ఉట్ల బ్రదర్స్

### యాదవ నగర్ నుండి దుబ్బపల్లి వరకు భారీ ర్యాలీతో ఘన స్వాగతం

సుల్తానాబాద్,మార్చి 20(జనంసాక్షి) : పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావుకు ప్రభుత్వం విప్పుగా ఎన్నికై మొట్టమొదటిసారిగా హైదరాబాదు నుండి పెద్దపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించగా, ఏడవ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్, జాతీయ మాజీ యూత్ కార్యదర్శి వరప్రసాద్ ఆధ్వర్యంలో యాదవ నగర్ నుండి భారీ ర్యాలీగా బయలుదేరి దుబ్బ పల్లి లో ఎమ్మెల్యే విజయరమణారావుకు డప్పు చప్పులతో భారి ర్యాలీతో, ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన అనంతరం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ రమణారావు కు ప్రభుత్వ విప్పుగా ఎన్నిక కావడం మరింత బలం చేకూరిందన్నారు. రానున్న రోజులలో విజయ రమణారావు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని వరప్రదీప్ వరప్రసాద్ తమ ఆశా భావాన్ని వ్యక్తం చేశారు.



# డీసీసీ సభ్యుడిగా పరమేశ్

పెద్దపల్లి,మార్చి 20(జనంసాక్షి) : టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సూత్రపు పరమేశ్ ను నియామకమయ్యారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ విడుదల చేసిన జిల్లా కార్యవర్గంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా చోటు దక్కింది. పరమేశ్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.కాగా తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు, జిల్లా అధ్యక్షులు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ లకు పరమేశ్ కృతజ్ఞతలు తెలిపారు. విప్ విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పరమేష్ తెలిపారు.



## యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యత్వ నమోదు

## - విద్యార్థి వసతి గృహానికి విరాళాల సేకరణ

పెద్దపల్లి,మార్చి 20(జనంసాక్షి) : యాదవ చారిటబుల్ ట్రస్ట్ లో చేరే వారు ఈనెల 31 లోపు సభ్యత్వ నమోదు చేసుకోవాలని యాదవ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా పెద్దపల్లి ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేని రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ ఆదేశాల మేరకు జిల్లాలోని మండల కమిటీలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఏప్రిల్ 10 నుండి జిల్లాలో ఉన్న 13 మండలాలకు మండల కమిటీలను ఎంపిక చేస్తామని, సంఘ బలోపేతానికి కృషి చేసే నాయకత్వాన్ని గుర్తించి అవకాశం కల్పిస్తామన్నారు. మహిళ, యువత, యోప విభాగాలను కూడా నియమిస్తామని అన్నారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న యాదవ విద్యార్థి వసతి గృహానికి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ రూ 40 లక్షలు విరాళం ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ఉన్న యాదవ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, ఎన్నారైలు, ఉద్యోగులు, అన్ని వర్గాల యాదవ కుల బాంధవులు భవన నిర్మాణానికి సహకరించి విరాళాలను అందించాలని కోరారు. యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలను ఆదుకుంటున్నామని అన్నారు. యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ లో ట్రస్టీ సభ్యత్వం తీసుకోదలచిన వారు ఈనెల 31 లోపు పొందాలని విజ్ఞప్తి చేశారు. ట్రస్టీ సభ్యత్వం రూ 1,10,116, ట్రస్ట్ సభ్యత్వం రూ. 10116 చెల్లించాలని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు చిలారపు పర్వతాలు యాదవ్, పెగడ రమేష్ యాదవ్, గొడుగు రాజ్ కుమార్ యాదవ్, వేల్పుల నాగరాజ్ యాదవ్,గుంపుల ఓదెలు యాదవ్, బత్తిని లక్ష్మణ యాదవ్, మారం వెంకటరమణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

